విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 08, సెప్టెంబర్ 2023

రైతుభరోసా కేంద్రాల్లో ఎరువులు సిద్ధం
డీలర్లు ఆంక్షలు విధిస్తే చర్యలు

విశాలాంధ్ర -వెలుగోడు : వెలుగోడు మండలంలోని రైతు భరోసా కేంద్రాలలో సమృద్ధిగా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రైతులందరూ రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులను కొనుగోలు చేయాలని మండల వ్యవసాధికారి పవన్ కుమార్ తెలిపారు. వెలుగోడు మండలంలో 107 టన్నుల యూరియా, 25 టన్నులు డిఏపి ఎరువుల నిలువలు ఉన్నాయని, రైతులు ఏ రకమైన ఎరువులు కావాలని సంబంధిత రైతు భరోసా కేంద్రం వద్ద నమోదు చేసుకొని ,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గురువారం గుంతకందాల, వెలుగోడు-3 రైతుభరోసా కేంద్రంలో నిలువ ఉంచిన యూరియాను పరిశీలించి రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. వెలుగోడు మండలంలోని ఎరువుల దుకాణాలను గురువారం ఏవో పవన్ కుమార్ తనిఖీ చేసి డీలర్లు ఎవరైనా యూరియాతో పాటు వేరే కాంప్లెక్సు కొనాలని రైతులపై ఆంక్షలు విధిస్తే అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీలర్లను హెచ్చరించారు.వెలుగోడు మండలంలోని రైతులు యూరియా కొనుగోలులో ఎటువంటి సమస్య ఉన్న మండల వ్యవసాయ అధికారికి తెలియజేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రామకృష్ణ, వెంకటశివ,అప్సర్, నాగమణి పాల్గొన్నారు.

నంద్యాలలో భారత్ జోడో సమ్మేళన యాత్ర
భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాలలో భారత్ జోడో సమ్మేళన యాత్ర శుక్రవారం జరిగింది.ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. నంద్యాల పార్లమెంటు డీసీసీ అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్ అధ్యక్షతన నూనేపల్లే కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి బయలుదేరిన ర్యాలీ నూనేపల్లి, ప్రభుత్వాసు పత్రి, సాయిబాబానగర్, టెక్కే, శ్రీనివాస సెంటర్ ల మీదుగా గాంధీచౌక్ వరకు సాగింది. ర్యాలీలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల మోహన్‌రావు, పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి వాసు, జిల్లా ఉపాధ్యక్షుడు బాలస్వామి, నంద్యాల నియోజకవర్గ కో-ఆర్డినేషన్ సభ్యుడు ఫరూక్, జిల్లా కార్యదర్శి రహిమన్, సేవాదళ్ నాయకులు మస్తాన్, ఆయా గ్రామాల నుండి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈసందర్భంగా లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతూ ఏడాది క్రితం రాహుల్ గాంధీ సెప్టెంబర్ 7న కన్యాకుమారి నుండి మొదలు పెట్టిన యాత్ర కాశ్మీర్‌లోని లాల్ చౌక్ దగ్గర ముగించారన్నారు. మొత్తం 4,050 కిలోమీటర్ల పాదయాత్రను జయప్రదంగా ముగించారని, పాదయాత్రకు సంఘీభావంగా భారత్ జోడో సమ్మేళన యాత్రను వేలాది మందితో నిర్వహించామన్నారు.

కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిలేటి స్వామి, జిల్లా కార్యదర్శి ఉన్నిగొర్ల జనార్దన్, నాయకులు మానపాటి శ్రీనివాస్‌గౌడ్, సుప్రవీణా, జిల్లా కో-ఆర్డినేటర్ పుల్లయ్య, శ్రీశైలం ఇంచార్జి ఇస్మాయిల్, డోన్ నియోజకవర్గం యూత్ అధ్యక్షులు శేఖర్ యాదవ్, బేతంచెర్ల మండల అధ్యక్షుడు రామాంజనేయులు యాదవ్, డోన్ మండల ఎస్సీ సెల్ రామమద్దయ్య, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు నాగలింగం, బాలకృష్ణ, సేవాదళ్ నాయకులు మస్తాన్, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే..

విశాలాంధ్ర- శిరివెళ్ళ : కుల, మత, వర్గ, వర్ణ, జాతి పరమైన సున్నితమైన వివాదస్పద సంఘటనలకు సోషల్ మీడియాలో పోస్టులకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చంద్రబాబునాయుడు సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సురేష్ అధ్యక్షతన పలువురు రాజకీయ ప్రతినిధులు పాల్గొన్నారు.వారితో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. రాజకీయ నాయకులు గాని ఇతర ప్రతినిధులు గాని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా ప్రోత్సహించిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు. ఎస్సై సురేష్ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో మండలంలో మతకల్లోలం సృష్టించే పోస్టులపై పోలీసులు నిఘా ఉంచారన్నారు. వాటికి కారణమయ్యేవారు ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీం, పోలిస్ సిబ్బంది, టీడీపీ, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డలో ఎన్ఐఏ సోదాలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : నియోజకవర్గ కేంద్రంలోని ఆళ్లగడ్డలో గురువారం తెల్లవారుజామున ఎన్ఐఏ సోదాలు నిర్వహించడంతో ఆళ్లగడ్డ ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. నంద్యాలకు చెందిన యూనిస్ నిషేధిత పాపులర్ ఫ్రంట్ సంస్థలో చురుగ్గా పనిచేస్తూ ఉగ్రవాద కార్యక్రమాల నిర్వహణలో పాల్గొంటున్నాడన్న అనుమానంతో నాలుగు నెలల క్రితం యూనిస్‌ను ఎన్ఐఏ దళాలు అదుపులోకి తీసుకున్నాయి. వారి విచారణలో యూనిస్ ఆళ్లగడ్డలోని ఖుద్బా వీధికి చెందిన ఆఫ్రిదాను వివాహం చేసుకున్నట్లు తెలుసుకోవడం జరిగింది. అందులో భాగంగా ఆఫ్రిదా తల్లి రబ్రిజా ఇంట్లో గురువారం సోదాలు నిర్వహించారు. ఈసోదాల్లో ఏమి సమాచారం లభించిందన్న వివరాలు గోప్యంగా ఉంచారు. ఉమ్మడి రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్రప్రదేశ్లో ఉగ్రవాద కార్యక్రమాల కదలికలు చోటు చేసుకున్న ఘటనలు లేవు. దాదాపు 9 ఏళ్ల అనంతరం జిల్లాలో ఉగ్రవాద కార్యక్రమాల నిర్వహణ సమాచారంతో ఎన్ఐఏ సోదాలు నిర్వహించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

చంద్రబాబు పర్యటన విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర- బనగానపల్లె : బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమం కు టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా హాజరవుతున్న దృశ్య విజయవంతం చేయాలని టిడిపి శ్రేణులకు, నాయకులకు, మహిళలకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పిలుపునిచ్చారు.ఉదయం 9 గంటలకు పట్టణంలోని జీఎంఆర్ ఫంక్షన్ హాల్ నందు మహిళలతో ముఖాముఖీ మహాశక్తి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : సచివాలయ కన్వీనర్లు.. గృహ సారధులు తమ పరిధి లోని ప్రజలం దరికీ ప్రభుత్వం అమలు చేస్తు న్న సంక్షేమ పథకాలు, బీమా వివరాలు అన్నింటిని ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించాల్సిన బాధ్యత మీపైనే ఉందని వైసీపీ మండల ప్రెసిడెంట్ రాజమోహన్‌రెడ్డి సూచించారు.ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆదేశాల మేరకు ముస్టిపల్లి, నల్లకాలువ బాపనంతపురం గ్రామాల్లో గ్రామ సచివాలయంలో కన్వీనర్ లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్, గృహసారథులకు అవగాహన కార్యక్రమంలో రాజమోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం కన్వీనర్లు, గృహ సారధులు నిర్వహించవలసిన బాధ్యత వంటి వాటిపై రాజమోహన్‌రెడ్డి అవగాహన కల్పించారు.

గడువులోగా సీసీ రోడ్లను పూర్తి చేయాలి

విశాలాంధ్ర - పాములపాడు : మండల పరిధిలోని గ్రామాల్లో మంజూరైన సీసీ రోడ్లు నిర్ణీత గడువు లోగా పూర్తి చేయాలని ఎంపీడీవో గోపి కృష్ణ సూచించారు. గురువారం మండల పరిధి లోని జూటూరు గ్రామంలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నూతనంగా రూ.20 లక్షలతో ఎస్సీ , బీసీ మరియు మసీద్ రోడ్ లైన్ వెంట నిర్మించిన సీసీ రోడ్లను మండల పరిషత్ అభివృద్ధి అధికారి గోపికృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో మంజూరు అయిన సీసీ రోడ్లు నాణ్యతా ప్రమాణలతో త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారులు, అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఈఓఆర్డీ శ్రీనివాసనాయుడు, సర్పంచ్ సావిత్రమ్మ, పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.

కూరగాయల సంత మార్కెట్ ప్రారంభం

విశాలాంధ్ర -జూపాడుబంగ్లా : మండలంలోని పారుమంచాల గ్రామంలో గురువారంగ్రామ సర్పంచ్ మాధవరం మాధవరం ప్రకాశం కూరగాయల సంత మార్కెట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ బస్టాండ్ ఆవరణంలో రోడ్డుకు ఇరువైపులా సంత జరిగేదని, ట్రాఫిక్ సమస్య మరియు దేవాలయ పనులు జరుగుతున్నందువలన సంత మార్కెట్ను మార్చడం జరిగిందని వారు తెలిపారు. గతంలో సంత మార్కెట్లో గొర్రెలు పశువులు ఎద్దుల బండ్ల మరియు వాహనాలు రాకపోకలతో ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతుండేవారని వారు తెలిపారు. ప్రజలు సమస్యలు తెలుసుకుని వారి అభిప్రాయం మేరకు సచివాలయం ఆవరణంలో నూతనంగా కూరగాయల సంత ఏర్పాటు చేయడం జరిగింది వారు తెలిపారు. భవిష్యత్తులో సంత మార్కెట్ రూపురేఖలు మారేలా రేకుల షెడ్లు ఏర్పాటు చేస్తానని గ్రామ అభివృద్ధి నా లక్ష్యం అని గ్రామ సర్పంచ్ తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎం కర్ణ ,రైతు సంఘం నాయకులు, రసూల్, రంగస్వామి, పెద్దన్న, ఏసన్న నడిపి మద్దిలేటి ,జాఫర్ మియా పాణ్యం రామచంద్రుడు , అల్లా బకాస్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

ఉలిందకొండలో కృష్ణాష్టమివేడుకలు

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : కల్లూరు మండల పరిధిలో ఉలిందకొండలో కన్నుల పండువగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శ్రీకృష్ణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు రమణ మాట్లాడుతూ గ్రామాల్లో బేధాబి ,ప్రాయాలు లేకుండా పండుగను ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. గ్రామంలో ఇలాంటి పండుగలు రావడం హర్షించదగ్గ విషయమన్నారు. ఒకరిని ఒకరు అర్థం చేసుకొని పండుగలు అందరం కలిసి చేసుకోవడం ఎంతో మంచి శుభ పరిణామని రమణ అభివర్ణించారు.

రైతుల పక్షపాతి సీఎం జగన్
ఎమ్మెల్యే తొగూర్ ఆర్థర్

విశాలాంధ్ర- జూపాడుబంగ్లా : రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి రైతుల పక్షపాతిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని ఎమ్మెల్యే తొగుర్ ఆర్థర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం ప్రక్కన ఉద్యానవన ఉత్పత్తుల కేంద్రమును వారు ప్రారంభించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే తోగురు ఆర్థర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతుల అభివృద్ధి కోసం గ్రామాల్లో రైతుబంధు కేంద్రాలు ఏర్పాటు చేసి వాటి ద్వారా రైతులకు ఎరువులు విత్తనాలు సబ్సిడీ ద్వారా అందిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా రైతులకు అనే సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి రైతు బాంధవుడు అయ్యారని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యానవనశాఖ అధికారి శ్నాగరాజు, డీఆర్డీఏ పీడీ శ్రీధర్‌రెడ్డి, ఎంపీపీ పెయ్యాల సువర్ణమ్మ, ఏరియా కోఆర్డినేటర్ దేగలయ్య, తహశీల్దార్ పుల్లయ్యయాదవ్ , మండల అభివృద్ధి అధికారి సుబ్రమణ్య శర్మ, గ్రామ సర్పంచ్ బాలయ్య, ఎంపీటీసీ కృపాకర్, ఏపీఎం అంబమ్మ, రైతుసంఘం అధ్యక్షుడు బోయ జగదీశ్వరుడు, వైసీపీ మండల నాయకులు మోతే పెద్దన్న, తూడిచెర్ల గ్రామ సర్పంచ్ బాల మద్దిలేటి, తంగేడంచ ఈదుల కరుణాకరరెడ్డి, తాటిపాడు కృష్ణారెడ్డి, ఉస్మాన్‌భాష, దేవ సహాయం, శివానందరెడ్డి, ఎర్రన్న, వైసీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, పాదుపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఇంకెన్నాళ్లు... ఈ మరుభూమి సమస్య

- శవంతో తహసీల్దారు కార్యాలయం ఎదుట ఆందోళన
- నాలుగు గంటల పాటు ఆందోళన
- అధికారుల హామీతో వెను దిరిగిన దళితులు

విశాలాంధ్ర -చాగలమర్రి : నంద్యాల జిల్లా చాగలమర్రి మండలంలోని తోడేంళ్లపల్లె గ్రామ దళితులు శవంతో తహశీల్దారు కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టిన ఘటన గురువారం చోటు చేసుకుంది. దళితులు, బాధితులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన మార్కు(65) ఈనెల 6న మృతి చెందాడు. కుటుంబీకులు, బంధువులు అందరు వచ్చారని అంత్యక్రియలు చేద్దామని అన్నీ సిద్ధం చేసుకున్నారు. గ్రామంలో దళితులు పూర్వం నుంచి మృతదేహాలను పూడ్చుకునే స్మశానవాటికలో గురువారం గుంతను తీసి అంత్యక్రియలకు సిద్ధమయ్యారు. స్మశాన స్థలం తనదని అదే గ్రామానికి చెందిన సంజీవరాయుడు కుటుంబీకులు అడ్డుపడ్డారు. శవాన్ని స్మశాన వాటికకు తరలించక ముందే గుంత తీసేప్పుడే అదే ప్రదేశంలోకి పోలీసులు వచ్చి అడ్డు చెప్పారని బాధితులు ఆరోపించారు. మృతుడి బంధువు లు జీవన్, బాబు, ఏసుదాసు, శ్రీను, పవన్ మరికొందరు మృత దేహాన్ని తీసుకునిచాగలమర్రి తహశీల్దారు కార్యాలయానికి తరలించి కార్యాలయం ఎదుట ఆందోళన, బైఠాయించారు. బాధితులు మాట్లాడుతూ గ్రామంలోని 97వ సర్వే నంబరు లో దళితుల స్మశానవాటిక కోసం 45 సెంట్ల స్థలం ఉందన్నారు. అదే గ్రామానికి చెందిన సంజీవ రాయుడు, వారి కుటుంబీకులకు 98వ సర్వే నంబరు లో స్థలం ఉంటే, తమ స్మశాన వాటికను కూడా కబ్జా చేశారని ఆరోపించారు. కాలనీలో ఎప్పుడు ఎవరు చనిపోయినా పూడ్చేప్పుడు ఇదే సమస్య ఎదురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న తహశీల్దారు సుభద్రమ్మ తోడేండ్లపల్లెలో వివాదస్పద స్థలం వద్దకు చేరుకున్నారు. వివాదస్పద స్థలాన్ని పరిశీలించి, చాగలమర్రికి చేరుకున్నారు. కార్యాలయం చేరుకున్న తహశీల్దారు, ఎస్సై రమణయ్య సర్దిచెప్పే ప్రయత్నం చేసినా దళితులు దాదాపు గంటపాటు వినలేదు. చివరికి తమకు అక్కడ సర్వే చేసి కొలతలు వేసి స్మశాన వాటికకు శాశ్వత పరిష్కారం చూపుతామని, హద్దులు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో దళితులు శాంతించారు. మృతదేహాన్ని తీసుకుని స్వగ్రామానికి చేరుకుని అంత్యక్రియలు నిర్వహించుకున్నారు.

చంద్రబాబు బహిరంగ సభాస్థలి పరిశీలన

విశాలాంధ్ర - నంద్యాల : బాబు ష్యురిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నంద్యాలకు విచ్చేస్తున్న నేపథ్యంలో పట్టణంలోని రాజ్ థియేటర్ సర్కిల్ నందు బహిరంగసభను ఏర్పాటు చేశామని పర్యటన ఇంచార్జ్ ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే జయనాగేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు వెదుర్ల రామచంద్రరావు, ఏవిఆర్ ప్రసాద్, నంద్యాల నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు పోతురాజు రవి కుమార్, నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, విత్తనాబివృద్ధిశాఖ మాజీ ఛైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి, న్యాయవాది తులసిరెడ్డితో కలిసి బహిరంగ సభ జరిగే స్థలాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. 8వ తేదీ సాయంత్రం 5.గంటలకు రాజ్ థియేటర్ సర్కిల్ నందు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ బహిరంగ సభ ఉంటుందని, అదే క్రమంలో 9వ తేదీ ఉదయం 11.30 గంటలకు పట్టణంలోని ఆర్.కె ఫంక్షన్ హాల్‌లో ముస్లిం సోదరు లతో ఆత్మీయ సమావేశం, కార్యకర్తల సమావేశంతో చంద్రబాబు పర్యటన ముగుస్తుందని తెలిపారు.

ముగిసిన మొహరం సంతాపదినాలు

విశాలాంధ-బనగానపల్లె : నియోజకవర్గ కేంద్రమైన బనగానపల్లెలో మొహరం 40 రోజుల సంతాప దినాలు ముగిశాయి. గురువారం శోకతప్త హృదయాలతో మాతం చేసుకుంటూ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జుర్రేరు వంతెన సమీపంలోని పీర్ల చావడిలో కూర్చోబెట్టిన పీర్ల మజ్లిస్ ప్రార్థనలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పాల్గొని మాతం ఊరేగింపును ప్రారంబించారు. ప్రతి ఏడాది మొహరం నెల ప్రారంభం నుంచి పదవ రోజున మొహరం షహదత్ వేడుకలు వేడుకలు నిర్వహించినప్పటికీ షియా మతస్తులు మరో 30 రోజులపాటు పట్టణంలో కొలువైన అషురానల వద్ద (పీర్ల చావడీల) వద్ద ప్రతిరోజు మజ్లిస్ చదువుతూ సంతాపదినాలు పాటిస్తారు. 40 రోజులపాటు సంతాప దినాలు పాటించిన అనంతరం సంప్రదాయం ప్రకారం విషాద గీతాలు అలపిస్తూ శోకతప్త హృదయాలతోమాతం నిర్వహించుకుంటూ పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. గత కొన్నేళ్లుగా పట్టణంలోని షియా తెగకు చెందిన రెండు వర్గాలు విడిగా ఈ సంతాప దినాలను నిర్వహిస్తున్నారు. బనగానపల్లె పాలించిన నవాబుల వంశీకుడు మీర్ ఫజల్ అలీఖాన్ ఆధ్వర్యంలో అదేవిధంగా షియా తెగకు చెందిన ఆగజాన్ వంశీకుల ఆధ్వర్యంలో ఈ ఊరేగింపు నిర్వహిస్తున్నారు. ముస్లింలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ఊరేగింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా బనగానపల్లె సిఐ తిమ్మారెడ్డి, ఎస్ఐ రామిరెడ్డి పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

విద్యుదాఘాతంతో కౌలు రైతు మృతి

విశాలాంధ్ర- మిడుతూరు: పొలంలో విద్యుదాఘాతానికి గురై కౌలురైతు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని 49 బన్నూరు గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు చింతలపల్లి గ్రామానికి చెందిన కొట్టం చంద్రశేఖర్ నాయుడు భార్య స్వగ్రామమైన బన్నూరులో మూడెకరాల పొలాన్ని కౌలుకు తీసుకున్నాడు.పొలంలో మిరప పంట కు నీళ్లు కడుతుండగా మోటార్ వైర్ అతనికి తగలడంతో కొట్టం చంద్రశేఖర్ నాయుడు(35) అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు.

ఫౌండేషన్ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర -బనగానపల్లె : వసుధ ఫౌండేషన్ వారు అందిస్తున్న సేవలు మరువ లేనివని పల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి పేర్కొన్నారు.మండల పరిధిలోని యనకండ్ల గ్రామానికి చెందిన చాంద్‌బాషాకు సంబంధించి ముగ్గురు ఆడబిడ్డలు అంగవైకల్యంతో బాధపడుతూ మంచాన పడ్డారు. బిసి రాజారెడ్డి యనకండ్లకు వెళ్ళినప్పుడు వారి పరిస్థితిని చూసి చలించిపోయి గత కొన్నేళ్లుగా తనసొంత డబ్బులతో ఒక్కొక్కరికి రూ.500 చొప్పున ప్రతి నెల రూ.1500 పంపిణీ చేస్తున్నారు. అలాగే వారి దీనావస్థను స్థానికంగా వసుధ ఫౌండేషన్ తరపున సేవలు అందిస్తున్న ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు టంగుటూరు శ్రీనయ్య, చైర్మన్ వెంకటరామరాజు దృష్టికి తీసుకెళ్లారు. వెంకట రామరాజు స్పందించి ముగ్గురికి పింఛన్ ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున ప్రతినెల రూ. 3 వేలు ప్రకారం వారి జీవితాంతం అందజేయనున్నట్లు తెలిపారు. ఈమేరకు కొత్తగా మంజూరైన పింఛన్ డబ్బులు రూ. 3 వేలను బిసి రాజారెడ్డి చేతుల మీదుగా తండ్రి చాంద్‌భాషాకు అందజేశారు. ఈకార్యక్రమంలో బొబ్బల మహేశ్వర్ రెడ్డి, టిప్‌టాప్ కలాం, బొబ్బల రామమద్దిలేటిరెడ్డి, నాగేందర్ రెడ్డి, నాగిరెడ్డి, ఖాదర్ బాషా పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీలో చేరిక

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : పట్టణంలోని అర్బన్ కాలనీలో 20 వ వార్డుకు చెందిన కోయ హొటల్ మున్నా, సోదరులు, సన్ని హితులతో కలిసి గురువారం వైసీపీని వీడి శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు విసిగెత్తి టీడీపీలోకి వస్తున్నారని తెలిపారు.కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - అవుకు : పట్టణంలోని పారిశ్రామిక శిక్షణ సంస్థలో నాలుగవ విడత ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ నాగరాజు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క సంవత్సరం కోర్సులో భాగంగా కంప్యూటర్, వెల్డర్, మెకానిక్ డీజిల్ మరియు రెండు సంవత్సరముల కోర్సులో భాగంగా ఫిట్టర్, మెకానిక్ మోటార్ వెహికల్, డ్రాఫ్ట్ మెన్ సివిల్, ఎలక్ట్రీషన్, ఎలక్ట్రానిక్స్ మెకానిక్ తదితర కోర్సులకు ఈనెల 19 సాయంత్రం 4 గంటల లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 22 తేదీ ఉదయం 10 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు రెండు ఫోటోలతో హాజరుకావాలని, ఎలాంటి కాల్ లెటర్స్ పంపబడవని తెలిపారు.

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : ఎరువులను డీలర్లు అధిక ధరలకు విక్రయిస్తే అలాంటి వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి డి.విష్ణువర్ధన్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం మండలంలోని ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏఓ డి.విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రైతుభరోసా కేంద్రాల్లో 60 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్ల వద్ద 71 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. డీలర్లు ఎవరైనా ఎరువులను నిర్ణీత ధరల కంటే అధిక ధరలకు విక్రయించినా, ఇతర ఎరువులను జత చేసి అమ్మినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఎరువుల విక్రయ దుకాణంలో మండల వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకుల మొబైల్ నెంబర్లు ఉన్నాయని, ఎరువులను అధిక ధరలకు విక్రయించినా, ఇతర ఎరువులను జత చేసి అమ్మినా ఫిర్యాదు చేయవచ్చని ఏఓ తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత తప్పనిసరి

విశాలాంధ్ర - బనగానపల్లి : విద్యార్థులు సీజనల వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివశంకరుడు, ఎం.పి.హెచ. ఈ.ఓ.ఎన్‌వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండల పరిధిలోని ఇల్లూరు కొత్తపేట సచివాలయం పరిధిలోని ప్రభుత్వ బీసీ బాయ్స్ హాస్టల్‌ను సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల గురించి, జ్వరం, జలుబు,దగ్గు, ఒళ్ళునొప్పులు మొదలగు లక్షణాలు కనబడితే మందులు తీసుకుని వాడుకుని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మునిరాజు, ఎంఎల్ హెచ్‌పి మౌనిక, ఏఎన్ఎం రాణి, ఆశావర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

విశాలాంధ్ర -చాగలమర్రి : మండల కేంద్రమైన చాగలమర్రిలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న వెంకటరాముడు ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు కోటయ్య ఆధ్వర్యంలో గురువారం పాఠశాలలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉత్తమ ఉపాధ్యాయుడిని దుశ్శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ఉపాధ్యాయులు శాస్త్రీ, మహబూబ్ బాషా, వినయ్, రవీంధర్ రెడ్డి, హరిహరనాథ్‌రెడ్డి, నారాయణమూర్తి, శివశంకర్, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఓటింగ్ యంత్రాల తరలింపు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఓటింగ్‌యంత్రాలను పరిశీలన నిమిత్తం ఆయా కంపెనీలకు తరలించడం జరుగుతుందని జిల్లా ఇంచార్జీ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పేర్కొన్నారు.గురువారం ఉదయం కలెక్టరేట్ ప్రాంగణంలోని ఈవిఎం గోడౌన్ లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఇంచార్జీ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య పరిశీలించారు.అనంతరం ఇంచార్జీ జిల్లా కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కలెక్టరేట్‌లోని ఈవిఎం గోడౌన్‌లను పరిశీలించడం జరిగిందని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని గోడౌన్‌లోని ఈవీఎం యూనిట్లను 2018 సంవత్సరం కంటే ముందు సరఫరా చేయబడిన ఈవీఎం యూనిట్లు బీఈఎల్ కంపెనీవి పరిశీలన నిమిత్తం 2598 బాక్సుల లోని 25,975 ఓటింగ్ యంత్రాలను, హైదరాబాద్, ఘజియాబాద్‌లోని బీఈఎల్ కంపెనీకి తరలించడం జరుగుతుందని ఈవీఎంలను స్కానింగ్ చేయడం జరుగుతుంది అని స్కానింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించామని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జీ కలెక్టర్ వెంట దేవనకొండ మండల తహశీల్దార్ వెంకటేష్ నాయక్, చిప్పగిరి మండల తహశీల్దార్ లక్ష్మీనారాయణ,ఎన్నికల సూపరిండెంట్ మురళి,వైసీపీ, టీడీపీ, బీజేపీ పార్టీల ప్రతినిధులు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భారీగా తరలి వెళ్లిన సీపీఐ ప్రజాసంఘాల నాయకులు

విశాలాంధ్ర - ఆదోనిరూరల్ : కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసు కునేందుకు సిపిఐ రాష్ట్ర సమితి చేపట్టిన బస్సు యాత్ర కార్యక్రమం ముగింపు సందర్భంగా తిరుపతి నగరంలో నేడు నిర్వహించే భారీ బహిరంగ సభకు సీపీఐ పట్టణ, మండల కార్యదర్శులు సుదర్శన్, కల్లు బావిరాజుల ఆధ్వర్యంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు దాదాపు 100మంది ఆదోని రైల్వే స్టేషన్ నుంచి గురువారం తరలి వెళ్లడం జరిగింది. ఈసందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అజయ్ బాబు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మత కల్లోలాలు సృష్టించి అమాయక ప్రజలను కేసులకు, హత్యలకు గురిచేసి కుటుంబాలను సర్వనాశనం చేసేందుకు కుట్రలు పన్నుతుందని వ్యాఖ్యానించారు.మోడీ అడుగుజాడల్లోనే వైసిపి ప్రభుత్వం జగన్ పాలన నడుచుకోవడం,నియంత వైఖరిని చాటుకోవడం,భూ దందాలు రోజురోజుకు పెచ్చిమీరి పోవడం జరుగుతుందని మండపడ్డారు. పెరిగిన నిత్యవసర ధరలు తగ్గించడంలో రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వా లు పూర్తిస్థాయిలో విఫలం చదువుతున్నా యని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రం లో బిజెపి,రాష్ట్రంలో వైసీపీ పార్టీలకు గుణపాతం చెప్పాల్సిన అవసరం రాష్ట్ర ప్రజలపై ఎంతైనా ఉందన్నారు.

రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తూ ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్, కార్పొరేట్ సంస్థ లకు ఊడిగం చేస్తూ బినామీలుగా మలుచు కోవడం ప్రజాస్వామ్యానికే తీరని సమస్యగా మారిందన్నారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వెంకన్న, షేక్షావలి, బసాపురం గోపాల్, నాయకులు, తదితరులు తరలి వెళ్లారు.

ఎరువులు ఈ పాస్ ద్వారానే విక్రయించాలి

విశాలాంధ్ర- వెల్దుర్తి : ఎరువు దుకాణాల విక్రయదారులు ఎరువులను ఈపాస్ ద్వారా మాత్రమే విక్రయించాలని మండల వ్యవసాయ అధికారి అక్బర్‌బాషా హెచ్చరించారు.గురువారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని శ్రీనివాస ఆగ్రో ఏజెన్సీ శ్రీ వెంకటేశ్వర, రేణుక మాత ఆగ్రో ఏజెన్సీస్ ఎరువులు పురుగు మందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి అక్బర్‌బాషా తనిఖీలు చేపట్టారు. దుకాణాల్లోని ఎరువులు, మందుల స్టాకులను రిజిస్టర్లు స్టాక్ బోర్డులు, లైసెన్సు అనుమతి పత్రాలు, గోడౌన్ స్టాక్ నిల్వలను పూర్తిస్థాయిలో పరిశీలించారు.అనుమతి ఉన్న ఎరువులు, పురుగుమందులు మాత్రమే విక్రయించాలని ఆదేశాలు జారీ చేశారు. సూచించారు. నాణ్యత నాణ్యత ప్రమాణాల నిమిత్తము పురుగుల మందు నమోనాలను సేకరించడం జరిగిందన్నారు.

క్లిష్టమైన యాంజియోప్లాస్టీని విజయవంతంగా నిర్వహించిన యశోద హాస్పిటల్స్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : హైదరాబాద్ సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, ఆధునిక ఇమేజింగ్ మరియి చికిత్స విధానాలతో, కర్నూలుకు చెందిన సుబ్బలక్ష్మమ్మ అనే మహిళ గుండె రక్తనాళాల్లో ఉన్న క్లిష్టమైన అడ్డంకిని విజయవంతంగా తొలగించినట్లు డాక్టర్ గురు ప్రకాష్ తెలిపారు.గురువారం నగరంలోని సూరజ్ గ్రాండ్ హెూటల్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ముఖ్యమైన రక్తనాళాలలో ఒకటైన ఎడమ సర్కమ్ఫ్లెక్స్ ఆర్టరీలో సంక్లిష్టమైన పీటీసీఎవస్ విజయవంతంగా నిర్వహించడంతో కర్నూలుకు చెందిన మహిళకు పునర్జన్మను ప్రసాదించినట్లు అయిందన్నారు."రోగి గుండె ఆరోగ్యానికి కీలకమైన రక్తనాళం అయిన ఎడమ సర్కమ్ఫ్లెక్స్ ధమనిలో అడ్డంకి ఏర్పడిందని, ఆ అడ్డంకి చాలా కఠినమైన కాల్షియమ్‌తో ఏర్పడిందన్నారు. దానిని కర్నూలులో రెండుసార్లు యాంజియోప్లాస్టీ ద్వారా తొలగించే ప్రయత్నాలు విఫలమయ్యారని,. అప్పుడు వ్యాధి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని, హైదరాబాదు లోని యశోద ఆసుపత్రిని సందర్శించమని రోగికి వైద్యులు సలహా ఇచ్చారని తెలిపారు.యశోద హాస్పిటల్‌లో తాను రోగి ఎడమ సర్కమ్ఫ్లెక్స్ రక్తనాళం నుండి కాల్సిఫైడ్ అడ్డంకిని తొలగించడానికి గైడెనర్ మైక్రో-కాథెటర్ మరియూ గ్రాండ్‌స్లామ్ గైడ్ వైర్తో సహా అడ్వాన్స్ ఇంటర్వెన్షనల్ టూల్స్ను ఉపయోగించి చికిత్సను విజయవంతం చేశారు. యశోద హార్ట్ ఇన్స్టిట్యూట్లో అధునాతన క్యాథ్లాబ్, అధునాతన ఇమేజింగ్ టెక్నాలజీలైన ఎఫ్ఎఫ్ఆర్, ఐవీయూఎస్ మరియూ అ ధునాతన ఐసీయూ, ఓసీటీ, ఈసీఎంఓలు ఉన్నాయని ఇవి సంక్లిష్టమైన శస్త్రచికిత్సలలో రోగులకు సంరక్షణను అందించడానికి ఉపయోగపడుతాయని డాక్టర్ గురు ప్రకాష్ పేర్కొన్నారు.యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ 3 దశాబ్దాలుగా విభిన్న వైద్య అవసరాలు కలిగిన వ్యక్తుల కోసం నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందిస్తోంది. వైద్య చికిత్సలో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను అందించే అత్యుత్తమ కేంద్రంగా యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అభివృద్ధి చెందింది. యశోద హాస్పిటల్ సోమాజిగూడ, సికింద్రాబాద్, మలక్పేట్ మరియు హైటెక్ సిటీలలో 4000 పడకలతో 4 ఇండిపెండెంట్ హాస్పిటల్స్ ఉన్నాయి. నాణ్యత మరియు సేవలో క్లిష్టతో ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తుందన్నారు. ఈ సమావేశంలో యశోదా హాస్పిటల్‌ప్రాంతీయ సమన్వయకర్త వెంకటాద్రి, రమణ, రాజారెడ్డి తదితరులు ఉన్నారు.

భగవద్గీత ద్వారా మనిషి సంతోషంగా ఎలా జీవించాలో తెలుస్తుంది

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : భగవద్గీత ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు.గురువారం కర్నూలు నగరంలోని ఇస్కాన్ టెంపుల్ లో ఆయన క్రిష్టాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇస్కాన్ సంస్థాపక ఆచార్యులు శ్రీలప్రభుపాదుల వారికి పుష్పాంజలి సమర్పించారు. తర్వాత జగన్నాదబలదేవ సుభద్రామాయిలకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం నగర శివారులోని గాయత్రీ గోశాలను సందర్శించి క్రిష్టాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి ఉట్టి కొట్టారు. అనంతరం గోమాతను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా టి.జి భరత్ మాట్లాడుతూ మనిషి సంతోషంగా ఎలా బ్రతకాలో భగవద్గీత ద్వారా తెలుసుకోవచ్చన్నారు. శ్రీ క్రిష్ణుడుని ఆరాధించడంతో పాటు ప్రతి ఒక్కరూ గోమాతను కూడా దర్శించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ ఆలయ నిర్వాహకులు, గాయత్రీ గోసేవ సమితి గౌరవ అధ్యక్షులు విజయ్ కుమార్, అధ్యక్షులు జగదీష్ గుప్త, ఇల్లూరు లక్ష్మయ్య, ఇల్లూరు రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు

విశాలాంధ్ర- హెూళగుంద : హెూళగుంద ప్రదాన రహదారి వర్షానికి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రజలకు అంతరాయం కలిగింది. ప్రజలు సర్పంచ్ రంగమ్మ దృష్టికి తీసుకు రావడంతో గురువారం తాత్కాలిక రోడ్డు ను గ్రామనాయకులు పంపా, గ్రామ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ , వార్డు మెంబరు హమీద్ ,ముత్తమ్మ ,ఉప సర్పంచ్ మీనాక్షమ్మ లు ప్రారంభించారు. గ్రామ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ మెయిన్ రోడ్డు రాకపోకలకు పెద్ద గుంతలు అవాంతరంగా ఉన్నందున జెసిబి యంత్రం ద్వారా గుంతలను పూడ్చి గరుసుమట్టిని వేయడం జరిగిందన్నారు. ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని విజ్ఞప్తి చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. తాత్కాలిక రోడ్డు మరమ్మకు వల్ల వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా అయిందని రోడ్డు మరమ్మతు చేసిన పంచాయతీ పాలకవర్గానికి కార్యదర్శికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

రెండు ఆటోలు ఢీ... పలువురికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - ఆస్పరి : మద్యం మత్తులో ఆటో నడుపుతూ వేగంగా వచ్చి వ్యవసాయ కూలీలతో ఎదురుగా వస్తున్న మరో ఆటోను ఢీ కొట్టిన ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలైనట్లు ఎస్సై వరప్రసాద్ తెలిపారు. ఈ ఘటన ఆస్పరి పోలీసస్టేషన్‌లో గురువారం ఉదయం చోటుచేసుకుంది. వివరాల మేరకు... జొహరాపురం గ్రామం నుంచి దేవనకొండకు వ్యవసాయ కూలీలతో పత్తి పంట కోత కోసం వెళ్తున్న ఆటో, బిల్లేకల్లు నుంచి ఆస్పరికి వస్తున్న మరో ఆటో వేగంగా వెళ్తూ ఆస్పరి సమీపంలోని సాయిబాబా దేవాలయం పొలిమేరల దగ్గర ఎదురెదురుగా రెండు ఆటోలు ఢీకొన్నాయి. దీంతో ఆటోల్లో ఉన్న కూలీలు ఆస్పరి కి చెందిన కోసిగి వెంకటేశ్వరమ్మ కు కాలు చేయి విరిగిపోగా జొహరాపురంకి చెందిన సంతోషమ్మ, అంజినమ్మ, కర్రెన్న, ప్రణీత రాణి, సుగుణమ్మ, పులికొండమ్మలకు తీవ్ర రక్తపు గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆస్పత్రికి ఎస్సై వరప్రసాద్ జీపులో, అలాగే 100 వాహనంలో తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కన్నుల పండువగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : పట్టణంలోని అమరావతి ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శ్రీకృష్ణ అష్టమి పురస్కరించుకొని విద్యార్థులు వేషధారణలు ధరించి అబ్బురపరిచారు. పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులతో పాటలు నృత్యాలు ప్రసంగాలు వివిధ సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తూ గోపిక,శ్రీకృష్ణ వేషధారణలు ధరించడంతో ఆకట్టుకున్నాయి.

ఆస్పరి : మండల కేంద్రంలోని నారాయణ ప్రైమ్ స్కూల్ లో గురువారం ఘనంగా జరుపుకున్నారు. వేడుకల్లో భాగంగా చిన్నారి విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలబాలికలు చిన్ని కృష్ణుడు, గోపిక, రాధల వేషధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు. రాధాకృష్ణుల జీవితచరిత్రను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. వెన్నకుండలతో బాలబాలికల హడావుడి ముచ్చటగొలిపింది. పిల్లనగ్రోవితో చిన్నారులు ఆటా పాటలు అందరినీ అలరించాయి. ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.

క్రిష్ణగిరి : మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో శ్రీకృష్ణ అష్టమి వారోత్సవ వేడుకలను గురువారం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో భక్తులు ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో పూజారి ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీకృష్ణ ప్రతిమను ఊరేగింపుగా పురవీధుల గుండా భక్తులు చిన్నపిల్లలు కోలాటంతో పెద్దఎత్తున ఊరేగింపు జరిపారు. చిట్యాల గ్రామంలో మొదటిసారిగా శ్రీకృష్ణ అష్టమి వేడుకలను ప్రజలు, భక్తులు ఎంతో ఉత్సాహంగా కనుల వండగగా జరిపించారు.

పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక రేయిన్ బో ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాల కరస్పాండెంట్ గోవిందరెడ్డి ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ విగ్రహంను అధిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులు గోపిక, శ్రీకృష్ణ వేషాదారణలో ఆకట్టుకున్నారు. గోపీక, శ్రీకృష్ణ వేషాదారణల్లోని చిన్నారులు ఉట్టీ ఉత్సవములో రంగులు చల్లుకుంటూ సంబరాలు చేసుకున్నారు. చిన్నికృష్ణుడు వేషాదారణలో అబ్బాయిలు, రాధా, గోపికల వేషాదారణలో అమ్మాయిలు అందంగా ముస్తాబు చేశారు.

బనగానపల్లె : పట్టణం సమీపంలో రవ్వలకొండ మీద అఖిల భారత యాదవ మహాసభ భానుముక్కల కమిటీ ఆధ్వర్యంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల పరిధిలోని పలుకూరులో యాదవుల సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేశిరెడ్డి హాజరైనారు.

వెలుగోడు: మండల కేంద్రమైన వెలుగోడు లోని సరస్వతి శిశు మందిరం ప్రాథమిక పాఠశాల శ్రీ కృష్ణాష్టమి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. మాజీ ఎంపీపీ సీతాలక్ష్మమ్మ పూజతో ప్రారంభించారు. డా. శివశంకర్‌రెడ్డి శ్రీకృష్ణుని గురించి విద్యార్థుకు వివరించారు. స్కూలు బయట, వినాయకుని గుడి దగ్గర ఎంపీపీ రమేష్ శ్రీకృష్ణ భగవాన్ పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు శ్రీకృష్ణుని వేషధారణతో కోలాటం, డంబుల్స్ , యోగ చాప్, పాటలు పాడి అలరించారు. చివరిగా ఉట్టికొట్టే కార్యక్రమంలో పదిమంది శ్రీకృష్ణులు పోటీపడి ఉట్టిని కొట్టడానికి ప్రయత్నించారు. అందులో బోయరేవుల విద్యార్థి పవన్ ఉట్టి కొట్టి ప్రథమ బహుమతి పొందాడు.

ఆళ్లగడ్డ : పట్టణంలో గత మూడు రోజుల నుండి జరుగుతున్న కృష్ణ జయంతి వేడుకలు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా స్థానిక అమ్మవారి శాల ఆవరణంలో ఉన్న గీతా మందిరంలో, గోకుల కృష్ణ దేవాలయంలో, జాతీయ రహదారిలో ఏవీ గోడౌన్స్ సమీపంలో ఉన్న ఇస్కాన్ టెంపుల్ లో ఉత్సవాలు జరిగాయి. ఆలయాల ఆవరణంలో ఉట్టి కొట్టే కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. సాయంత్రం శ్రీకృష్ణునికి ఆళ్లగడ్డ పురవీదుల్లో గ్రామోత్సవం జరిగింది.

రుద్రవరం : మండలంలోని హరినగరం గ్రామ సమీపంలో వెలసిన హరే కృష్ణ హరే రామ క్షేత్రంలో ఇస్కాన్ కమిటీ వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా చంద్ర కేశవ దాస్ అధ్యక్షతన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీకృష్ణ సంకీర్తనలు శ్రీకృష్ణ రాయబార నాటకంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. వందలాది మంది సమక్షంలో నిర్వహించిన ఉట్టి కొట్టే ఘటాన్ని అహెూబిల గ్రామవాసులు దక్కించుకున్నారు.ఇస్కాన్ కమిటీ సభ్యులు భోజన వసతిని కల్పించారు.

సంత మార్కెట్‌లో

తిష్ట సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర -దేవనకొండ : మేజర్ గ్రామ పంచాయతీ దేవనకొండ సంతమార్కెట్‌లో సమస్యలు తిష్ట వేశాయి. ఎన్నో ఏళ్లుగా పట్టించుకునే నాథుడే లేదు. పారిశుధ్యం, పందుల సైర్య విహారం తో పాటు వర్షం వస్తే బురదమయంగా మారుతుంది. సరైన షెడ్యూలు లేక వర్షాకాలం, ఎండాకాలం వ్యాపారాలు ఇబ్బందులు ఎదురుకోవడం జరుగుతుంది.సంతలో కూరగాయలు కోనేందుకు వచ్చే ప్రజలు సైతం శుభ్రంగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. మార్కెట్లో వ్యాపారులకు మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడంతో, మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆదాయమే తప్ప అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం విఫలమైన్నట్లు ప్రజలు అంటున్నారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి.. యువకుడు మృతి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ఆదోని మండలం పాండవగల్ గ్రామ సమీపంలో బోయ వీరేష్ (26)అను యువకుడు రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. పెద్ద తుంబలం ఎస్సై వీరయ్య తెలిపిన వివరాలు ఇలా ఉండగా కోసిగి మండలం కొలమాన్ పేట గ్రామానికి చెందిన బోయ వీరేష్ తన ద్విచక్ర వాహనంపై ఉదయం తల్లికి చికిత్స నిమిత్తం ఆదోనిలో ఒ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువచ్చి,చికిత్స అనంతరం తల్లిని ఆటోలో ఎక్కించి కోసిగికి పంపగా బోయ వీరేష్ తన ద్విచక్ర వాహనంపై కోసిగికి ప్రయాణం కొనసాగిస్తున్న పాండవగల్ గ్రామ సమీపాన ప్రధాన రహదారిపై ప్రమాదం చోటుచేసుకుంది.మృతుడికి ముగ్గురు కొడుకులు,ఒక కుమార్తె,భార్య ఉన్నారు.

ఫీజుల దోపిడీపై విచారణ చేపట్టాలి

విశాలాంధ్ర -ఆదోని రూరల్ : పట్టణ,మండల పరిధిలో పుట్టగొడుగుల దర్శనమిస్తున్న ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆర్పీఎస్ఎఫ్ డివిజన్ సహాయ కార్యదర్శి హరికృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకులు సమావేశంలో హరికృష్ణ మాట్లాడారు ఫీజుల దోపిడీపై ఎంఈఓ విచారణ చేపట్టాలని, ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమాల్లో ఐదు సార్లు వినతి పత్రాలను సమర్పించిన విచారణ చేపట్టలేదని ఆగ్రహ వ్యక్తం చేశారు. ఆ అధికారి అధిక ఫీజుల దోపిడీని ప్రోత్సహిస్తున్నారా అంటూ నిలదీశారు. ప్రభుత్వా అనుమతులు లేకుండా నర్సరీ నుండి పదవ తరగతి వరకు 20వేల నుండి 90 వేల వరకు అనేక సెక్షన్ల పేరుతో అక్రమ ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారని మండిపడ్డారు. పేద మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు మెరుగైన విద్య అందించాలంటే జరుగుతున్న ఫీజులతోపిడిపై సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ స్పందించే విచారణ చేపట్టి సంబంధిత మండల స్థాయి అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మహేష్, పవన్,రాము,విష్ణు,మోహన్, వర్ధన్ పాల్గొన్నారు.

ఆసక్తి గల

క్రీడా పోటీల్లో పాల్గొనండి

విశాలాంధ్ర- హెూళగుంద : మండలంలోని ఆసక్తి గల క్రీడాకారులు ఇంగలదహల్ జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణంలో 11న జరిగే మండల స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనాలని జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ ఎస్ఎండి నజీర్ అహ్మద్ కోరారు. ఎస్‌జి ఎఫ్ఐ ఆధ్వర్యంలో అండర్ 14, అండర్ 17, క్రీడా పోటీలు జరుగుతాయని అందుకోసం ఆసక్తి ఉన్న క్రీడాకారులు హైస్కూల్ ధ్రువపత్రాలను పొంది క్రీడల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. మండల స్థాయి క్రీడా పోటీలు ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయన్నారు.